# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, సెప్టెంబర్ 16, 2023 | పేజీలు :




## రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య విప్లవం

**జనగామ, సెప్టెంబర్ 15, మనం ప్రతినిధి :** తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య విప్లవం సంభవిస్తున్నదని వైద్యుల తయారీ కర్మాగారంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వరంగల్ ఉమ్మడి జిల్లా కేంద్రంలోని ఎంజిఎం హాస్పిటల్ ని అభివృద్ధి పరచుకున్నామని, వరంగల్ లోనే రూ 11 కోట్లతో అంతర్జాతీయ స్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని సిద్ధం చేసుకుంటున్నామని, వరంగల్ ని మెడికల్ హబ్ గా మార్చుకుంటున్నామని, జనగామ జిల్లాను ఊహించలేకపోయామని ఇవ్వాళ జనగామకు మెడికల్ కాలేజీ, అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ రావడం ఆనందంగా ఉందని ఒక వైద్య ఆరోగ్య రంగంలోనే ఇంత అభివృద్ధి జరిగిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి 9 మెడికల్ కాలేజీలను ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం ఉదయం 12 గంటల 36 నిమిషాలకు ప్రారంభించారు. జనగామ మెడికల్ కళాశాల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. మంత్రితోపాటు ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జెడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ జమున, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ సుహాసిని, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, పలువురు ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతకుముందు మంత్రి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు కలిసి జనగామ ప్రధాన కూడలి నుంచి చంపక్ హిల్స్ వరకు 7 కి.మీ. మేర భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సీఎం మెడికల్ కాలేజీలు ప్రారంభించిన అనంతరం విద్యార్థులతో మంత్రి మమేకం అయ్యారు. కాలేజీ స్థితిగతులు, చదువులు, ప్రారంభం సందర్భంగా సీఎం సందేశం ఎలా ఉందంటూ ప్రశ్నించారు. ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నతంగా ఎదిగి అంతర్జాతీయస్థాయిలో రాణించి, ఈ ప్రాంతానికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి ఆకాంక్షించారు. గొప్ప అవకాశం కల్పించిన సీఎం కెసిఆర్ కు రుణపడి ఉంటామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. మంత్రి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. వారి అనుభవాలు, అనుభూతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు వచ్చిన అవకాశం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పరిస్థితులను గుర్తుకు తెస్తూ, ఇప్పుడున్న అవకాశాలను, సీఎం కెసిఆర్ కల్పిస్తున్న సదుపాయాలను అభినందించారు. ఆనంతరం బహిరంగ సభలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, డాక్టర్ తాటికొండ రాజయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, గతంలో మెడిసిన్ చదవాలంటే -మిగతా 2లో

## పార్టీలో కెసిఆర్
# నిర్ణయమే అంతిమ శిరోధర్యం

**-అంతా తెలంగాణ కోసం ఉద్యమించిన వాళ్ళే !**

**-తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములే**

**-రిని, ఎప్పుడు, ఏ విధంగా గుర్తించాలన్నది సీఎం కి తెలుసు పార్టీ కోసం... అంతా కలిసి కట్టుగా కష్టపడి పని చేయాలి అందరినీ కాపాడుకునే బాధ్యత నాది**





**జనగామ, సెప్టెంబర్ 15 మనం ప్రతినిధి :** అంతా తెలంగాణ కోసం ఉద్యమించిన వాళ్ళే ! తెలంగాణ ఉద్యమంలో, పునర్ నిర్మాణంలో పాలు పంచుకున్నవాళ్ళే పార్టీకి ఎవరూ తక్కువ కాదు ఎక్కువ కాదు. అంతా సమానమే అయితే ఎవరి సేవలు ఎలా తీసుకోవాలి. ఎవరిని ఎప్పుడు ఏ విధంగా గుర్తించాలన్నది సీఎం కి బాగా తెలుసని కెసిఆర్ నిర్ణయమే అంతిమ శిరోదార్యామణి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ మెడికల్ కాలేజీ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడారు. అంతకుముందు సభలో కడియం శ్రీహరి, డాక్టర్ తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలు మాట్లాడారు. ఈ సందర్భంగా వారి అనుచరులు సభలో హంగామా చేశారు నినాదాలు ఇచ్చారు కేరింతలు కొట్టారు బల నిరూపణ తరహాలో ప్రవర్తించారు. దీంతో ఎర్రబెల్లి తాను మాట్లాడే సమయంలో వారికి గట్టి సమాధానం చెప్పారు. వేదిక మీద ఉన్న నేతలకు సైతం చురకలు అంటించారు. పార్టీ నిర్ణయమే అంతిమం, శిరోధార్యం, ఎంతటి వారైనా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలి ఏ బాధ్యత ఇచ్చినా పార్టీ కోసం అంతా కలిసి కట్టుగా కష్టపడి పని చేయాలని అంటూ సుతిమెత్తగా హెచ్చరించారు. అంతేగాక కడియం అనుభవజ్ఞులు, రాజయ్య త్యాగశీలి, ముత్తిరెడ్డి ఉద్యమకారుడు, వీళ్ళందరినీ నేను కాపాడుకుంటానని సిఎం కెసిఆర్ కి చెప్పి రక్షించుకుంటాను. అని భరోసా ఇచ్చారు.

## పెద్దతండలో పర్యటించిన
# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**-బిఆర్ఎస్ హయంలోనే తండాలు అభివృద్ధి చెందాయి**

**-తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ ది**



**సంగెం, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** సంగెం మండలంలోని పెద్దతండ గ్రామంలో శుక్రవారం ఉదయం పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం, పల్లె ప్రకృతివనం, డంపింగ్ యార్డ్, అంతర్గత సిసి రోడ్లు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తండాలకు మహర్దశ వచ్చిందని అన్ని రంగాల్లో అభివృద్ధికి కేసీఆర్ కృషి చేశారని పేర్కొన్నారు. తండాలను -మిగతా 2లో

## అభివృద్ధే మా మొదటి ఎజెండా : ఎమ్మెల్యే

**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధి తమ మొదటి అజెండాగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 37 వ డివిజన్లో నాలుగు కోట్ల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని



ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో 4 వేల కోట్ల నిధులుతో అద్భుత ప్రగతి సాధిస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ కి తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని -మిగతా 2లో

# అభివృద్దే మా మొదటి ఎజెండా

**మొదటి పేజీ తరువాయి....** అందుకే మనకు అత్యధిక నిదుకు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు 37 వ డివిజన్ లో 4 కోట్ల నిధులతో అన్ని ప్రాంతాలను గొప్పగా అభివృద్ధి చేసుకోవడానికి నేడు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ అభివృద్ధి ద్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నామని తనని మరింత మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్, డివిజన్ అధ్యక్షులు సంగరబోయిన విజయ్ తో పాటు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దతండలో పర్యటించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**మొదటి పేజీ తరువాయి....**గ్రామపంచాయతీగా ఏర్పాటుచేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. తండాలకు ప్రత్యేక నిధులతో తండాలకు, మండలాలకు అనుసంధానంగ ఉండే రహదారులు పునరుద్ధరణ చేసుకున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో రాష్ట్ర ప్రజలకు ప్రశాంతంగా ఉన్నారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రజల్లో ఉన్న ఆదరణ చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ఎవరని కుట్రలు చేసినా ప్రజల్లో ఉన్న ఆదరణతో కేసీఆర్ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, సీఎం కేసీఆర్ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాళ్ల అధికారులు ఉన్న రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలవుతున్న సంక్షేమ పథకాలు అమలు చేసి ఇక్కడ మాట్లాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2023 అందుకున్న

# రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్








**వరంగల్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** క్రీస్తు జ్యోతి మినిస్ట్రీస్ సొసైటీ ఆఫ్ క్రైస్ట్ వ్యవస్థాపకుడు రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్ ప్రెసిడెంట్, హౌస్ ఆఫ్ కామన్స్ పార్లమెంట్, లండన్ యునైటెడ్ కింగ్డమ్ లో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ద్వారా ఇంటర్నేషనల్ ఎక్సలెన్స్ అవార్డు 2023 ను అందుకున్నారు ఈ సందర్భంగా పలువురు డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు

# రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య విప్లవం

**మొదటి పేజీ తరువాయి...** పక్క రాష్ట్రాలకు పోయేదని . డోనేషన్లు, ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడి ఆస్తులు అమ్మకునేని ఇంతా చేస్తే, మన రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేదని ఇవ్వాళ తెలంగాణలోని ఒక్క వరంగల్ ఉమ్మడి జిల్లాలోనే 5 మెడికల్ కాలేజీలు ఏర్పడ్డాయిని దీంతోపాటు 5 పెద్ద దవాఖానాలు వచ్చాయని, రాష్ట్రంలో 26 కాలేజీలు ఏర్పడ్డాయిని అన్నారు.. తెలంగాణ రాష్ట్రం డాక్టర్ తయారీ కర్మాగారంగా మారుతున్నదని, ఏడాదికి 10 వేల మంది డాక్టర్లను తయారు చేసే స్థాయికి చేరిందని అన్నారు. ఇంతేగాక, రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల్లో 85 శాతం సీట్లు స్థానికులకే లభించే విధంగా రాష్ట్రం నిర్ణయం తీసుకుందని అన్నారు.

మెడికల్ హబ్ గా వరంగల్ ఉమ్మడి జిల్లా కేంద్రం ......

వరంగల్ కేంద్రం మెడికల్ హబ్ గా మారుతున్నదని ఎంజిఎం, ఎస్ఎస్జివై సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు తోడుగా కొత్తగా వరంగల్ లో రూ.11 వందల కోట్లతో అంతర్జాతీయ స్థాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను నిర్మిస్తున్నాం అని తెలిపారు.. దీంతో ఇక ఎలాంటి రోగానికైనా మన దగ్గరే ఉచితంగా అంతర్జాతీయ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి వివరించారు.

వైద్య రంగం రాష్ట్రంలో 3 వ స్థానంలో జనగామ ........

దేశంలో వైద్య రంగంలో మన తెలంగాణ రాష్ట్రం ఇవ్వాళ 3 వ స్థానంలో నిలిచిందని, అలాగే జనగామ జిల్లా రాష్ట్రంలో 3 వ స్థానంలో ఉందని ఇదంతా ఇక్కడ బాగా పని చేస్తున్న వైద్యులు, సిబ్బంది ఘనత ఇక ఇక్కడ జనగామలో సీట్లు వచ్చిన విద్యార్థులు బాగా చదువుకోవాలని వైద్యులుగా మన జిల్లాకు, రాష్ట్రానికి అంతర్జాతీయ కీర్తిని తేవాలి అని మంత్రి ఎర్రబెల్లి ఆకాంక్షించారు.

కాంగ్రెస్ మొండి చేయి ఇస్తే, మన చెవిలో బిజెపి పువ్వు పెట్టింది .....

రాష్ట్రంలో సీఎం కెసిఆర్ ఒక విజన్ తో పని చేస్తుంటే, ఆ రెండు పార్టీలు డి-విజన్ (విభజించు..పాలించు) తో పని చేశాయన్నారు. కాంగ్రెస్ హయాంలో మెడికల్ కాలేజీలు కొత్తగా రాలేదు. వారికి అధికారం చెలాయించడంతోనే సరిపోయింది. ప్రజలకు చేసిందేమీ లేదని ఈ మధ్య కర్ణాటకలో వచ్చిన కొద్దిపాటి ఊపుతో లేచి లేచి ఎగురుతున్నారని మొన్నామధ్య రేవంత్ రెడ్డి, 3 గంటల కరెంటు చాలని చెప్పడంతో మళ్ళీ కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందని ఎద్దేవా చేశారు. ఇక బిజెపి పార్టీ, ప్రభుత్వం మన రాష్ట్రం చెవిలో పువ్వు పెట్టిందని ఎగతాలి చేశారు. మొన్నామధ్య 150 మెడికల్ కాలేజీలను దేశవ్యాప్తంగా ఇచ్చి, తెలంగాణకు ఒక్క కాలేజీని కూడా ఇవ్వలేదన్నారు. ఇంత నీచంగా బిజెపి పద్ధతి ఉందని తెలిపారు. కానీ సీఎం కెసిఆర్ మాత్రం రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ చేస్తున్నారు. రాష్ట్రంలో వైద్య ఆరోగ్య విప్లవం తెస్తున్నారని తెలిపారు. హాస్పిటల్స్, పడకలు, వైద్య సదుపాయాలు పెంచుతూ, వైద్యులు, సిబ్బందిని నియమిస్తూ, రాష్ట్రంలో వైద్య పరంగా ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నారని తెలిపారు. ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు తెలివిగా, సంతోషంగా, హాయిగా ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ హయాంలో వైద్య పరంగా జరిగిన, జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. ప్రజలకు వైద్యం అందుబాటులోకి వచ్చిందని, ఎక్కడికక్కడ హాస్పిటల్స్, మెడికల్ కాలేజీలు, వైద్య పరికరాలు, సిబ్బందిని పెంచడం వల్ల, ప్రతి సమస్యకూ హైదరాబాద్ కుపోయే పరిస్థితి పోతోందన్నారు. అలాగే ప్రైవేట్ హాస్పిటల్స్ దోపిడీ కూడా నిరోధించబడిందని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కెసిఆర్ డైరెక్ట్ గా చర్లపల్లి జైలుకే

వరంగల్, సెప్టెంబర్ 15, మనం బ్యూరో : తెలంగాణలో కాంగ్రెస్ ఈ నెల 16, 17 తేదీలో నిర్వహించే సమావేశం దేశ, రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా మారనున్నది అని, ఇక్కడి నుండే ఎన్నికల శంఖారావం పూరించబోతున్నాం అని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి లక్ష్మయ్య మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసపూరిత ప్రచారాలతో ప్రజలను మోసం చేస్తున్నాయి రాజాకీయాలు చేయాలి ప్రజలకోసం, ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ప్రజాస్వామ్యం కోసం, రాజ్యాంగం కోసం 2014 నుండి రాజకీయ పార్టీలు రాజకీయంలాగా చేస్తూ బ్రిటిష్ వాళ్ళలాగా దోచుకోపోవడం బెదిరించడం, ఆధిపత్యం చేయడం లాంటి కోణంలో పరిపాలిస్తున్నాయి, రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసిందుకు ప్రజాక్షేత్రంలో ప్రజా సమస్యలపై గళం విప్పేందుకే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర చేపట్టారు. పేదరికం, నిరుద్యోగ రేటు తీవ్ర స్థాయిలో చేరాయి. మేకిన్ ఇండియా, హర్ ఘర్ జల్, ఆత్మనిర్భర్, భారత్ లాంటి మోడీ మాటలు నీటి మీద రాతలుగా మిగిలిపోయాయి. మోడీ 2014 లో ఏవిధంగా వచ్చిండు 15 లక్షలు ఇస్తానని అన్నాడు, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అన్నాడు నల్ల ధనం రూపు మాపుతానని అన్నాడు. ఉద్యోగాలు కల్పించిండా ? 15 లక్షలు ఇచ్చిండా ? 2 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిండా, 89 లక్షల ఉద్యోగాలు ఇస్తానని దేశంలోని అన్ని మీడియా మధ్యమాలల్లో ప్రాంతీయ భాషల్లో అడ్వర్టైజ్ ఇచ్చిండు వారికీ ఇచ్చే ఒక నెల జీతం సంవత్సరం జీతం ప్రచారానికి ఖర్చుపెట్టింది మోడీ. కేవలం ప్రచారా ఆర్భాటం తప్ప ఏమి లేదు ప్రచారంతో పబ్బం గడుపుతున్నాడు. 2014 లో 14 వేల కోట్లు స్విస్ బ్యాంకులో ఉన్నాయి, 2022 చివరి వరకు 8 ఇండ్లల్లో 31 వేల 700 కోట్లు ఉన్నాయి.

## వ్యక్తిగత సిబ్బందిని పరమర్శించిన ఎమ్మెల్యే



**వరంగల్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ గారి వ్యక్తిగత సిబ్బంది బాబురావుకు ప్రమాదవశాత్తు గాయాలయి సంరక్ష హాస్పిటల్ లో చేరగా హాస్పిటల్ కి వెళ్లి బాబురావును పరామర్శించి తనకు అన్ని విధాలా అండగా ఉంటానని తెలిపి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు...

## నువ్వు సల్లంగుండాలి

**-మా ఓటు నీ (మీ పార్టీ) కే**

**-మళ్ళీ నువ్వే గెలువాలి బిడ్డా**



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** తెలంగాణా ప్రభుత్వం కేసీఆర్ గొప్ప మనసుతో ముసలవ్వలకు ఇస్తున్న పించన్ వారికి ఎంతో భరోసా ఇస్తుంది వారి గుండెల్లో నిండిన అభిమానాన్ని 37 వ డివిజన్ సందర్శనకు వెళ్లిన ఎమ్మెల్యే నరేందర్ కు ఓ ముసలవ్వ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వద్దకు వచ్చి 3016 పెన్షన్ ఇస్తున్న "కేసీఆర్ సారు, మీరు సల్లంగ ఉండాలి బిడ్డా "మా ఓటు మీ పార్టీకే" అంటూ ఆశీర్వదించింది.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేయండి

**-ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పైడాకుల అశోక్**

**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** ఈనెల 17 వ తేదీన హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభను విజయవంతం చేయాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణను ఇచ్చిన తల్లి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథులుగా హాజరయ్యే ఈ విజయ భేరి సభకు భారీ ఎత్తున జన సమీకరణ జరపాలని ఆయన కోరారు.

# చెరగని చిరునవ్వు తన స్వంతం





**వరంగల్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** ప్రజా సంక్షేమమే ఆయన ధ్యేయం తనని నమ్మిన వారి అభివృద్దే తన లక్ష్యంగా పేదోళ్ల పాలిట పెద్దన్న అయితడు ఆపదన్న వారికి అండగా ఉంటడు అలుపెరుగని నేత ఓరుగల్లు తూర్పు అభివృద్ధి ప్రదాత నన్నపునేని నరేందర్ ఉదయం 8 గంటలకు ఇంటినుండి బయలుదేరి 37వ డివిజన్లో అన్ని శాఖల అధికారులను వెంటబెట్టు కొని ప్రతి వాడలో గల్లీ గల్లీ పాదయాత్రగా మొదలైన తన ప్రయాణం అలుపెరుగక నిరంతరాయంగా ప్రతి ఇంటి సమస్యను తెలుసుకొని నోట్ చేసుకొని పలు సమస్యలను తక్షణ పరిష్కారం చూపుతూ రాత్రి 8 గంటల వరకు తన అన్వేషణ కొనసాగింది అయినా ఎమ్మెల్యే నరేందర్ అలసిపోలేదు సాయంత్రం 8గంటలకు సాహితీ పాఠశాలలో ప్రజలతో సమావేశం అయ్యి తనను నమ్మికున్న కార్యకర్తలు ప్రజల తెలిపిన సమస్యలు వారి అవసరాలను వినతుల రూపంలో రాత్రి 10గంటల తరువాత సైతం అక్కడే ఉండి వారి వినతులు స్వీకరిస్తూ ఎంత అలసిన చెరగని చిరునవ్వుతో ప్రజలతో మమేకం అవుతూనే ఉన్నాడు ఎమ్మెల్యే నరేందర్.

### సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి పనులు

# ప్రతిపక్ష పార్టీల్లో వణుకు పుట్టిస్తున్నది





**-ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

**సంగెం, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష పార్టీల్లో వణుకు పుట్టిస్తున్నది. ప్రతిపక్షాలు విమర్శించే స్థాయి లేకుండా తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలంలోని లోహిత గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలో నాలుగు కోట్ల ఎనభై లక్షలతో లోహిత నుండి గోపనపల్లి వరకు నూతన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఏడాది మార్చి నెలలో కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన 166 మంది రైతులకు గాను 15 లక్షల పైగా విలువచేసే చెక్కులను ఎమ్మెల్యే రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పైన పెట్టిన కేసు వెనక్కి తీసుకోవాలి



**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** తమ పిల్లలను ప్రయివేట్ పాఠశాలల్లో చదివించే ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే చదువు రావడం లేదని పిల్లల తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం చిరుత పల్లి జీపీఎస్ పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు చిరుతపల్లి గ్రామంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఏడు నెలలుగా ఏకోపాధ్యాయురాలు చేత పాఠశాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. 51 మంది గిరిజన విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయురాలు బోధించ లేక పోతున్నారని, అందువల్ల పిల్లలకు చదవడం, రాయడం, లెక్కలు చేయడం కూడా రావడం లేదని మీడియా ముందు వాపోయారు. ఎన్ని సార్లు ఐటిడిఏ విద్యాశాఖ అధికారి డిడి పోశం కి, పిఓ అంకిత్ కు దరఖాస్తు చేసుకున్న పట్టించు కొక పోవడం తోనే తల్లితండ్రులు అంతా ఏటూరునాగారం ఐటిడిఏ ముందు ధర్నా చేశామని తెలిపారు. సర్పంచ్ నర్సింహా మూర్తి మా పిల్లల చదువు కోసం మాకు అండగా నిలిసి పోరాటం చేస్తున్నాడని తెలియజేశారు. విద్యాశాఖ అధికారి డిడి పోశం ను నిలదీసి అడిగినందుకే ఆయన కేసు పెట్టినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ పైన కేసు పెట్టి మమ్మల్ని భయపెట్టించాలని అధికారులు కుట్ర చేసినట్లు తెలిపినారు. సర్పంచ్ నర్సింహా మూర్తి పైన పెట్టిన అక్రమ కేసును వెనక్కి తీసుకోవాలని ప్రాజెక్ట్ అధికారిని తల్లితండ్రులు డిమాండ్ చేశారు. కేసు వెనక్కి తీసుకోక పోతే 7 నెలలు గా ఉపాధ్యాయుడిని నియమించకుండా తమ పిల్లలకు విద్యకు దూరం చేసిన డిడి పోశం పైన విద్యా హక్కు చట్టం ప్రకారం 51 కేసులు పెడతామని తెలియజేశారు. ప్రాథమిక ఉచిత విద్య రాజ్యాంగం ఇచ్చిన మా హక్కు అని అన్నారు. అది కల్పించాల్సిన బాధ్యత అధికారుల పైన, ప్రభుత్వం పైన ఉండన్నారు. ప్రజల పైన కేసులు పెట్టే విష సంస్కృతీ మారాలన్నారు. అధికారుల్లో జవాబు దారితనం ఉండాలని అన్నారు. మా పిల్లలను చదువు కు దూరం చేసి మమ్మల్ని ఇంకా అమాయకత్వం లోకి నెత్తుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాకు ఏ సమస్య లేకపోతె ఐటిడిఏ కి వచ్చి ధర్నా చేసే అవసరం ఏంటని ప్రశ్నించారు డిడి తప్పుడు ప్రకటనలు ఇవ్వడం మానుకోవాలని అన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం మా పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించక పోగా, అడిగినందుకు సర్పంచ్ పైన దౌర్జ్యంగా డిడి చేత కేసు పెట్టించిన ప్రాజెక్ట్ అధికారి పైన మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి







**వర్ధన్నపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం లోని రామవరం గ్రామం నుండి చేరిపల్లి కుటుంబ సభ్యులు 50 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది వీరికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనికి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు..పార్టీలో చేరిన వారిలో చెరిపల్లి సోమయ్య, చేరిపల్లి అశోక్, చెరిపల్లి పెంటయ్య, చెరిపల్లి వెంకటయ్య, నర్సయ్య, సత్యం, కృష్ణ, బయ్యన్న, ఏలీయా, కొమురయ్య, మొగిలి, ఎల్లయ్య, రాములు వీరితో పాటు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

(ఫోటోలు 15 వరంగల్ 7,8)

## మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పోల్యుషన్ కంట్రోల్ బోర్డు అధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేసి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ అశ్విని తానాజి వాకడే, మునిసిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా పాల్గొన్నారు.

# 37వ డివిజన్ సందర్శించిన ఎమ్మెల్యే నన్నపునేని





**వరంగల్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టి మునుపెన్నడూ తూర్పు నియోజకవర్గంలో జరగని, చూడని విధంగా డివిజన్ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టారు అందులో భాగంగా శుక్రవారం 37 వ డివిజన్లోని ముదిరాజ్ వాడలో కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ తో కలిసి అన్ని శాఖల అధికారులతో గల్లీ గల్లీకి తిరుగుతూ ప్రతి ఇంటిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను నోట్ చేసుకొని పలు సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. పూర్తి అయిన, పూర్తి కావలసిన సిసి రోడ్లు, డ్రైనేజీలు పరిశీలిస్తూ, పెన్షన్స్ రాని వారి వివరాలను సేకరిస్తూ వాడవాడన ఎమ్మెల్యే కలియతిరిగారు. విధుల్లో అలసత్వం వహిస్తున్న పలువురు అధికారులపై ఎమ్మెల్యే మండిపడ్డారు. డ్రైనేజీలలో ఉన్న వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు ప్రభుత్వ పాఠశాలను సందర్శించి వసతులపై అధ్యాపకులు అడిగి తెలుసుకొని మధ్యాహ్న భోజనాన ఏర్పాట్లని పరిశీలించారు. వాడలోని ప్రజలు తెలిపిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పెన్షన్ తీసుకుంటున్న అవ్వలు, కేసీఆర్ సంక్షేమం, నరేందర్ అభివృద్ధి ఫలాలు పొందిన పలువురు ఎమ్మెల్యే కి వారి దీవెనెలను అందజేసారు. అనంతరం యాదవ వాడ సందర్శనకు కదిలారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపిన కేసీఆర్





### -కుల వృత్తులకు ప్రోత్సాహం అందంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది

### -ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : కుల వృత్తులను ప్రోత్సహించడంతోపాటు పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ముందుకెళ్తున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం కుంటపల్లి గ్రామంలోని ఊరచెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన మత్స్యకారులను సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని తెలిపారు. నీటి వనరులున్న చోట వంద శాతం సబ్సిడీపై చేపలు, రొయ్యల పెంపకానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో మత్స్య సంపద గణనీయంగా వృద్ధి చెందిందని చెప్పారు. ఈ క్రమంలో మార్కెటింగ్ వసతితో మత్స్యకార కుటుంబాలకు మరింత ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అవకాశమున్న చోట హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లను ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ తోడ్పాటుతో రాష్ట్రంలో చేపల ఉత్పత్తి రెట్టింపు అయ్యిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి మాయమాటలు నమ్మొద్దు

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి







**వరంగల్ రూరల్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** రాష్ట్రాన్ని ఏండ్లకేండ్లు పాలించిన కాంగ్రెస్, బిజెపి ప్రజలకు చేసిందేమీ లేదు. సొంతలాభం చూసుకున్నారే గానీ ఏ ఒక్క పనీ చేయలేదని, వాళ్లకు ప్రజలపై ప్రేమ లేదు. అభివృద్ధి ఎజెండా లేదని, ప్రజలకు మాయమాటలు చెప్పి మళ్ళీ అధికారంలోకి రావాలని చూస్తున్నారని, వారికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగినబుద్ధి చెప్తారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామంలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతువేదికలో తీగారాజుపల్లి, సోంమ్లతండ, షాపూర్ గ్రామాలకు చెందిన రైతులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఏడాది మార్చి నెలలో కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన 473 మంది రైతులకు గాను రూ 44 లక్షల 80 వేల విలువచేసే నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలిపితే కాంగ్రెస్, బిజెపి నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, కమిటీ సభ్యులు, రైతులు, గ్రామస్తులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి బహిరంగ సభను జయప్రదం చేయాలి

**బచ్చన్నపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రేపు జనగామలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శు క్రవారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎడబోయిన సాయి రెడ్డి మరియు ఆ నాటి పోరాట అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ దొరల రాచరిక



పాలనకు వ్యతిరేకంగా దోపిడి పీడల నుండి వెట్టి చాకిరి విముక్తి కల్పించాలని ఆనాడు కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు నడిపారని అన్నారు. ఆ పోరాటంలో కమ్యూనిస్టులు 4 వేల మంది ప్రాణతార్పం చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని, అటువంటి మహత్తర పోరాట అమరవీరుల సంస్మరణ బహిరంగ సభ రేపు జనగామ జిల్లాలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఉంటుందన్నారు. ఈ సభను పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి బైరగోని బలరాములు, ఇమ్మడి బుచ్చిరెడ్డి, రామగల్ అశోక్, నాంపల్లి సిద్ధులు, ఏకం రెడ్డి గాల్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియమ్మ తెలంగాణ ఇచ్చిన దేవత

**బచ్చన్నపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభను జయప్రదం చేసి బిఆర్ఎస్, బిజెపి లకు దడ పుట్టించాలని ఆ పార్టీ జనగామ జిల్లా నాయకులు జంగిటి విద్యనాథ్ కార్యకర్తలను, అభిమానులను ఉత్తేజపరచారు. శు క్రవారం వారు బచ్చన్నపేట మండల కేంద్రంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజక వర్గం తుక్కుగూడాలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన విజయభేరి సభకు మండలం నుండి



కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సభకు తెలంగాణ ఇచ్చిన సోనియగాంధి విచ్చేసి పార్టీ ప్రవేశ పెట్టె 5 పథకాలను ప్రకటించబోతున్నారని అన్నారు. పార్టీలో అంతర్గత పోరు అని అజెండాగా చెప్పుకునే ప్రతిపక్ష నాయకులకు మనమంతా కాంగ్రెస్ పార్టీ గూటి పక్షులమని యెలుగత్తుదామని అన్నారు. జనగామ కు అదిష్టానం ఎవరిని ప్రకటించిన పార్టీ గెలుపుకు అందరం కృషి చేద్దామని అన్నారు.

# సరైన ఆహారం తీసుకుని పోషకాహారలోపాన్ని తరిమికొట్టాలి

జనగామ, సెప్టెంబర్ 15, మనం ప్రతినిధి : సరైన పోషక ఆహారం తీసుకున్నట్లైయితే పోషకవిలువలను పెంచుకోవచ్చని ఎదిగే వయస్సులో ఆరోగ్యంగా దృడంగా ఉండాలని పోషకవిలువలున్న ఆహారం ప్రతి రోజు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్, అన్నారు. గురువారం సోమరాజుపల్లి పాఠశాలలో అంగన్వాడీ టీచర్ కమల ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ పక్షం కార్యకక్రమంలో పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు గర్భిణీ స్త్రీ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ గర్భంతో ఉన్న ఉన్న మహిళలలు సరైన పోషకాలున్న ఆహారం తీసుకోవాలని ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**వాజేడు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** వాజేడు మండలం పరిధిలోగల ఇప్పగూడెం గ్రామంలో కాపెడ్ స్వచ్ఛంద సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు సుమారు వందమందికి మెడికల్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా వాజేడు పిహెచ్సి వైద్యులు డాక్టర్ మధుకర్ సీజనల్ వ్యాధుల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. అదేవిధంగా స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లుర్ద్ రాజుగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయలక్ష్మి , ఏఎన్ఎం నాగేంద్రకుమారి శేఖర్ సంస్థ మండల కోఆర్డినేటర్ కామేష్ వెంకటాపురం మండల కోఆర్డినేటర్ హనుమంత్, సరూప, రమాదేవి, భాస్కర్ ప్రసాద్, ఉష, ఇందిరా, ప్రశాంత్, సుజల పాల్గొన్నారు

## రేపటి బహిరంగ సభను జయప్రదం చేయాలి



**బచ్చన్నపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** సెప్టెంబర్ 17 తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా రేపు జనగామలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శు క్రవారం మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎడబోయిన సాయి రెడ్డి మరియు ఆ నాటి పోరాట అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ దొరల రాచరిక పాలనకు వ్యతిరేకంగా దోపిడి పీడల నుండి వెట్టి చాకిరి విముక్తి కల్పించాలని ఆనాడు కమ్యూనిస్టులు వీరోచిత పోరాటాలు నడిపారని అన్నారు. ఆ పోరాటంలో కమ్యూనిస్టులు 4 వేల మంది ప్రాణతార్పం చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులదని, అటువంటి మహత్తర పోరాట అమరవీరుల సంస్మరణ బహిరంగ సభ రేపు జనగామ జిల్లాలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో ఉంటుందన్నారు. ఈ సభను పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి బైరగోని బలరాములు, ఇమ్మడి బుచ్చిరెడ్డి, రామగల్ అశోక్, నాంపల్లి సిద్ధులు, ఏకం రెడ్డి గాల్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలసాని కృషితో మండల అభివృద్ధికి నిధులు కేటాయింపు



**వాజేడు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ కృషితో మండలంలోని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కొరకు కోటి 50 లక్షల రూపాయలు ఎస్డిఎఫ్ గ్రాంట్ నుండి సీఎం కేసీఆర్ బడ్జెట్ మంజూరు చేశారని బిఆర్ఎస్ పార్టీ వాజేడు మండల అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ సెంటర్లో శుక్రవారం నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు బాలసానికి కృతజ్ఞతలు తెలిపారు. త

# గౌడ మేధావులు మౌనం వీడాలి

**-గౌడ ఉన్నత వర్గాలు గీతవృత్తికి చేయూతను అందించాలి.....**

**-కేజికేయస్ జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్**



కాజీపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ : గీత కార్మికులకు గౌడ మేధావుల తోడ్పాటు అవసరమని, గౌడ మేధావుల మౌనం గీత కార్మికులకు శాపం కారాదని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు. కన్నతల్లి లాంటి వృత్తి అంతరించిపోతుందని తాతలు, తండ్రులు ఈ వృత్తిపై జీవనం సాగిస్తేనే మనం వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి తల్లి లాంటి వృత్తి ఆధరణ, ఆధునికీకరణ లేక, ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రమాదపు అంచున ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత ప్రమాదకరమైన వృత్తి కావడం, ఏడాది పాటు వృత్తి లో మనుగడ లేకపోవడంతో గీతా కార్మికులు, వారి కుటుంబాలు గీత వృత్తికి దూరం అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ, కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, వృత్తి కనుమరుగుతుంటే కనీస స్పందన కరువైందని అన్నారు. గౌడ మేధావులు వారిదైన శైలిలో గీత కార్మిక వృత్తి లోని సమస్యలపై నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ గీతా కార్మిక శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆయన కోరారు. ప్రతి ఉద్యమంలోనూ, హక్కుల సాధనలో పాత్రికేయుల సేవలు మరువలేనివి. అటువంటి పాత్రికేయులు గౌడ కులంలో ఎక్కువ సంఖ్యలో ఉండడం సంతోషకరమన్నారు. ఎన్నో ఉద్యమాలలో హక్కుల సాధనకు వారి రచనలు, కథనాలతో సమస్యలకు పరిష్కారం చూపుతూ కార్మికుల జీవితాలలో వెలుగు నింపుతున్న పాత్రికేయులు అంతరించిపోతున్న తమ తల్లి లాంటి వృత్తిని, వృత్తిని చేస్తున్న గీతా కార్మికుల సమస్యలను కలం పోటుతో నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతూ గీత వృత్తిని కాపాడే దిశగా, గీత కార్మికులకు వెన్నంటి ఉండాలని ఆయన ప్రాధేయపడ్డారు.గౌడ కులంలో ఉన్న పారిశ్రామికవేత్తలు, ఉన్నత వర్గాలు రాజకీయ నేతలు, వివిధ వర్గాలు వృత్తిని, కార్మికున్ని కాపాడే దిశగా గ్రామాలను ఎంపిక(దత్తత) చేసుకొని తాడి, ఈత, ఖర్జూర, గిరక చెట్లను, హైబ్రిడ్ రకాలను వివిధ గ్రామాలలో నాటి, వాటి సంరక్షణ చూసుకోవాలని కోరారు. కల్లుకు, నీరాకు మంచి మార్కెట్ ఆదరణ వచ్చేలా చూడాలని, వృత్తి రక్షణకు చర్యలు తీసుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకుచ్చి గీతా కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపాలని ఆయన కోరారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

**కాజీపేట, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల చక్రపాణి అన్నారు. హన్మకొండ బస్టాండ్ నుండి అమరధామం వరకు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట 75 వ వారోత్సవాల సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దున్నేవారికే భూమి కావాలని సాగిన విరోచిత తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని నడిపించిన చరిత్ర కమ్యూనిస్టు లేదని ఆయన తెలిపారు. దీనికి మతం రంగు పులమడానికి బిజెపి చేసే ప్రయత్నాలు నైజాం ముస్లిం కాబట్టి, హిందువులు తిరుగుబాటు చేశారని చరిత్రను వక్రీకరించడం దుర్మార్గమన్నారు. నైజా ముస్లిం అయినా భూస్వాములు, జాగిర్దారులు, దేశ ప్రముఖులైన విసునూర్ రామచంద్ర రెడ్డి లాంటి హిందువులపై ఆధారపడి పరిపాలన చేశారు. వీరందరూ ఒకటై పేదలను,రైతులను చిత్రహింసలు పెట్టారని దీంతో కులాలు, మతాలకతీతంగా వీరి ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన దాంట్లో వీరనారి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, షేక్ బందగి, సోయాబుల్లాఖాన్, మొయినుద్దీన్ అనేక మంది వీరులు పోరాడి అమరులై నైజాంకు, భూస్వాములకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని ఆయన గుర్తు చేశారు. ఈ పోరాట సమయంలో బిజెపి మాతృ సంస్థ అయిన జనసంఘ్ ఇంకా ఏర్పడనేలేదని ఆయన తెలిపారు. ఈ పోరాటంలో మత వైశమ్యాలు పెంచే కుయుక్తులను తిప్పి కొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పోరాటంతో బిజెపికి ఎలాంటి సంబంధం లేదని చరిత్రను వక్రీకరిస్తే కాలగర్భంలో కలుస్తారని ఆయన తెలిపారు. ఈ పోరాటం వల్ల పది లక్షల ఎకరాల భూములు పేదల స్వాధీనం చేసుకున్నారు. సుదీర్ఘ పోరాటంలో 4,000 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణ త్యాగాలు చేశారు. 3000 గ్రామ స్వరాజ్యాలుగా విముక్తి అయ్యాయని వారు తెలిపారు. ఈ పోరాటంలో భూ సంస్కరణ చట్టం ఎజెండా మీదకు తెచ్చిన మహత్తర పోరాటం చేయడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళులని వారన్నారు.

## నడక యంత్రాన్ని ప్రారంభించిన
# ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సంగెం, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** సంగెం మండలం కాట్రపల్లి గ్రామంలో కర్రతో తయారుచేసిన నడక యంత్రాన్ని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు. విద్యుత్ అవసరం లేకుండానే నడక యంత్రాన్ని తయారు చేసిన హరీష్ నీ ఈ సంధర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ప్రభుత్వం అందిస్తున్న కుల వృత్తుల ప్రోత్సాహకం హరీష్ కుటుంబానికి అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎదిర పీహెచ్‌సీ పరిధిలో
# డ్రై డే, ఫ్రైడే కార్యక్రమం



**వెంకటాపురం నుగూరు, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** మండలంలోని ఏదిర పీహెచ్‌సీ పరిధిలోని సిబ్బంది అన్ని సబ్ సెంటర్లలలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించి ఇంటింటికి జ్వర సంబంధమైన సర్వే నిర్వహించినట్లు ఎదిర పిహెచ్‌సీ వైద్యాధికారిణి భవ్య తెలిపారు. మలేరియా, డెంగ్యూ కి రక్త పరీక్షలు నిర్వహించి తదనుగుణంగా మందులు అందజేసి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు వివరించారు. మండలంలోని చర్చిపేట, నుగూరు, సీతారాంపురం, మంగవాయి గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎం లు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఆరోగ్య సహాయకులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

# పెద్దమనుషులు బాగున్నారా...



**వరంగల్ టౌన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** అందరూ భోజనం చేశారా రోడ్లు బాగున్నాయా మీ వాడకట్టుకు ఎం సమస్యలున్నా నాకు చెప్పండి మీ అపతి సంపతిలో బాగమైదామనే ఇంటింటికి తిరిగి సమస్యలు రాసుకుంటున్న అంటూ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ 37 వ డివిజన్ ఇంటింటి సందర్శనలో బాగంగా పోచమ్మ దేవాలయం వద్ద రచ్చబండపై కూర్చున్న పెద్దమనుషులను ఎమ్మెల్యే ఆత్మీయంగా పలకరించి కాసేపు ముచ్చటించగా అంతా మంచిగుంది బిడ్డా మంచిగా చేస్తున్నారు అంటు పెద్దమనుషులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈసారి కూడా మళ్ళీ నువ్వే మా ఎమ్మెల్యే వి అంటూ దీవించారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో 247 వ రోజు అన్నదానం



**వరంగల్ పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాకు చెందిన నాగరాజు మంజుల దంపతుల కుమారుడు వేదాంత్ పుట్టినరోజు సందర్భంగా నాగరాజు మంజుల దంపతుల సహకారంతో వరంగల్ ఆటోనగర్ లో ఉన్న లూయిస్ ఆదర్శ బ్లైండ్ స్కూల్లో ఉన్న చిన్నారులకు 247 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, జ్యోతి, భావన, సృజన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), ఊరటి రవికుమార్, యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

# రోడ్డు పనులు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



**సంగెం, సెప్టెంబర్ 15, మనం న్యూస్ :** సంగెం మండలం కాట్రపల్లి గ్రామంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ.1 కోటి 5 లక్షలతో కాట్రపల్లి గ్రామం నుండి వడ్డెరగూడెం వరకు నూతనంగా మంజూరైన బిటి రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మార్చి నెలలో అకాల వర్షాలకు పంట దెబ్బతిని నష్టపోయిన 484 మంది రైతులకు గాను రూ.56 లక్షలకు పైగా విలువచేసే చెక్కులు వారు పంపిణీ చేయడం జరిగింది. పజాప్రతినిధులు, అధికారులు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు పాల్గొన్నారు.